




పించే హాయి.. ఇక రానే రాదీ రేయి' అని ఆరుద్ర చెప్పిన అనుభూతే కలుగుతుంది! ప్రఖ్యాతమైన భవనాల నమూనాలను పూలతో నిర్మించిన ఈ గార్డెన్ పేరుకు తగ్గట్టుగానే మిరాకిల్!

**అబ్బో.. ఎన్ని వింతలో!**

వంద రకాలకుపైగా పూల జాతులు ఉన్న ఈ ఉద్యాన వనంలో సృష్టిలో ఉన్న అన్ని రంగులూ కనువిందు










చేస్తాయి. ఈ వన్నెల వనంలో ల్యాండ్ అయినట్లుగా ఉన్న ఎయిర్ బస్ 380 నమూనా కూడా పూల మొక్కలతోనే నిర్మించారు. ఈ సూపర్ జంబో ఎయిర్ క్రాఫ్ట్ కోసం అయిదు లక్షల పూల మొక్కలు ఉపయోగించారట. ఒక రూపం కోసం అత్యధిక పూలు వినియోగించిన నిర్మాణంగా ఇది గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులోనే ఉన్న బటర్ ఫ్లై పార్క్ మరింతగా అలరిస్తుంది. పూల వర్ణాలకు పోటీగా రంగురంగుల సీతాకోకచిలుకలు విరులపై వాలుతూ, గాల్లో తేలుతూ పర్యాటకులకు ఆనందాన్ని పంచుతాయి. కనువిందు చేసే ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను మాత్రమే కాదు ఫొటోగ్రఫీలో రాణిస్తున్నవారికీ కేరాఫ్‌గా నిలుస్తున్నది. నవంబర్ నుంచి మే వరకు ఈ నందన వనానికి పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుంది. కాస్త చల్లదనం ఎక్కువగా ఉండే డిసెంబర్‌లో ఇక్కడ విరులు కొల్లలుగా పూసి అలరిస్తాయి. శని, ఆదివారాల్లో మాత్రమే ఈ పార్క్ తెరిచి ఉంటుంది.■





